TIMES OF VARTHA (01-04-2025)M_times of varha main (13-2).qxd 4/1/2025 7:23 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ మంగళవారం, 01 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 239 పేజీలు 09 వెల : 6/-




## భారత్ వృద్ధి రేటు 6.5 శాతం..

- 2025-26కు ఈవై ఎకానమీ వాచ్ అంచనా
- విద్య, ఆరోగ్యంపై ఖర్చు పెంచాలని సూచన

న్యూఢిల్లీ: ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరంలో భారత దేశం 6.5 శాతం రేటుతో వృద్ధి సాధించే అవకాశం ఉందని ఈవై ఎకానమీ వాచ్ అంచనా వేసింది. ప్రభుత్వ నిధులను వివేకంతో, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, మానవ మూలధన అభివృద్ధికి సహకరించే స్పష్టమైన ఆర్థిక వ్యూహాలను అమలు చేస్తే, దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలు పెరుగుతాయని ఆ సంస్థ తెలిపింది. 2024 ఏప్రిల్– 2025 మార్చి మధ్య కాలంలో భారత దేశ వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతమని ఈవై ఎకానమీ వాచ్ మార్చి ఎడిషన్ వెల్లడించింది. తదుపరి సంవత్సరంలో 6.5 శాతం వృద్ధి చెందుతుందని తెలిపింది. రానున్న రెండు దశాబ్దాల్లో భారత దేశం సాధారణ ప్రభుత్వ విద్య, ఆరోగ్య రంగాల్లో వ్యయాలను క్రమంగా పెంచాల్సి ఉంటుందని చెప్పింది. అధిక ఆదాయం గల దేశాలు చేసే వ్యయాలకు దగ్గరగా భారత్ కూడా ఖర్చు చేయవలసిన అవసరం ఉంటుందని వివరించింది. విద్యా రంగంలో ప్రస్తుతం ప్రభుత్వ వ్యయం జీడీపీలో 4.6 శాతం ఉందని 2047–48 ఆర్థిక సంవత్సరం నాటికి దీనిని 6.5 శాతానికి పెంచాలని సూచించింది. దేశ జనాభాలో యువత సంఖ్య, పని చేసే సామర్థ్యం గలవారి అవసరం పెరుగుతుండటాన్ని బట్టి ఈ పెరుగుదల అవసరమని తెలిపింది. 2020–21లో ఆరోగ్య రంగంపై జీడీపీలో 1.1 శాతం ఖర్చు చేశారని, 2047–48 ఆర్థిక సంవత్సరం నాటికి దీనిని 3.8 శాతానికి పెంచాలని పేర్కొంది. ఆరోగ్య సంరక్షణ సేవల మెరుగుదల, సత్ఫలితాల కోసం ఈ ఖర్చు అవసరమని వివరించింది. ఎక్కువ మంది యువత, తక్కువ ఆదాయం గల రాష్ట్రాలకు విద్య, ఆరోగ్య సంరక్షణ అవసరాలకు తగినట్లుగా అదనపు నిధులను అందజేయాలని తెలిపింది. దశలవారీగా ఆర్థిక పునర్నిర్మాణం చేయడం వల్ల ఈ లక్ష్యాలను సాధించవచ్చునని, వృద్ధితో రాజీ పడాల్సిన అవసరం లేదని చెప్పింది.

## హైదరాబాద్ ఇక జిసిసి హబ్..

### సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

- నగరంలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్న వాన్ గార్డ్ సంస్థ
- ఏఐ, డేటా అనాలసిస్, మొబైల్ టెక్నాలజీ కేంద్రంగా వ్యవహరించనున్న జిసిసి
- ఈ ఏడాది చివరినాటికి ప్రారంభం
- వాన్‌గార్డ్‌కు దేశంలో ఇదే తొలి కేంద్రం
- హైదరాబాద్‌లో సానుకూల పరిస్థితులు ఉన్నందునే జిసిసి ఏర్పాటు: వాన్ గార్డ్ ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్‌ను గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల (జిసిసి) హబ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి తెలియజేశారు. ప్రపంచ స్థాయి జిసిసిలకు హైదరాబాద్‌ను గమ్య స్థానంగా మారుస్తామని తెలిపారు. అత్యం త ప్రతిష్ఠాత్మకమైన వాన్ గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో జిసిసిని ఏర్పాటు చేయనునట్లు ప్రకటించిన సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా వాన్ గార్డ్ వెల్లడించింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐవో, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి–వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సిఎంవో ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్ లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం.

మిగతా 4లో..



## మయన్మార్‌లో మళ్లీ భూకంపం..

### రిక్టర్ స్కేలుపై 5.1 తీవ్రత నమోదు

మయన్మార్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై ఆ భూకంప తీవ్రత 5.1గా నమోదైంది. దాంతో ఇళ్ల నుంచి ప్రజలు భయంతో బయటికి పరుగులు తీశారు. మయన్మార్‌లోని రెండో అతిపెద్ద నగరమైన మాండలే సమీపంలో 5.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (USGS) నివేదించింది. వెంటనే స్పందించిన సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను బయటకు తీసుకు రావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అయితే శుక్రవారం సంభవించిన భారీ భూకంపం వల్ల రోడ్లు, వంతెనలు, కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. కాగా శుక్రవారం మయన్మార్‌లో 7.7 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 1600 మందికిపైగా మృతిచెందారు. 3,400 మందికి పైగా అదృశ్యమయ్యారు. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. 4.3 తీవ్రతతో, మధ్యాహ్నం 2.30 గంటలకు 3.8

మిగతా 4లో..

## ముంబయి తొలి విజయం

- నైట్‌రైడర్స్‌పై 8 వికెట్ల తేడాతో గెలుపు
- ఛేదనలో రికెల్టన్ అజేయ అర్ధ సెంచరీ



ముంబయి : ఐదుసార్లు చాంపియన్ ముంబయి ఇండియన్స్ ఐపీఎల్18లో తొలి విజయం నమోదు చేసింది. సోమవారం ముంబయిలోని వాంఖడె స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కత నైట్‌రైడర్స్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వరుస పరాజయాల తర్వాత సొంతగడ్డపై ఆడిన ముంబయి ఇండియన్స్ బంతితో, బ్యాట్‌తో కోల్‌కతను కుమ్మేసింది. 117 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ముంబయి 12.5 ఓవర్లలోనే 121/2 పరుగులతో ఛేదించింది. మరో 43 బంతులు ఉండగానే లాంఛనం ముగించింది. ఓపెనర్ రియాన్ రికెల్టన్ (62 నాటౌట్, 41 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) ఛేదనలో అజేయ అర్ధ సెంచరీతో కదం తొక్కగా.. సూర్యకుమార్ యాదవ్ (27 నాటౌట్, 9 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ ముగింపు అందించాడు. రోహిత్ శర్మ (13), విల్ జాక్స్ (16) మళ్లీ విఫలం అయ్యారు. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్‌ను యువ పేసర్ అశ్వని కుమార్ (4/24) కకావికలం చేశాడు. దీపక్ చాహర్ (2/19) సైతం అశ్వనికి తోడవటంతో కోల్‌కత నైట్‌రైడర్స్ బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కుప్పకూలింది. పవర్‌ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోయిన నైట్‌రైడర్స్ 16.2 ఓవర్లలో 116 పరుగులకు ఆలౌటైంది. మిడిల్ ఆర్డర్‌లో రఘువంశీ (26, 16 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), లోయర్ ఆర్డర్‌లో రమణ్‌దీప్ సింగ్ (22, 12 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్), రింకు సింగ్ (17, 14 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), మనీశ్ పాండే (19, 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) కోల్‌కతకు గౌరవప్రద స్కోరు అందించారు. వెంకటేశ్ అయ్యర్ (3), అంద్రీ రసెల్ (5), క్వింటన్ డికాక్ (1), సునీల్ నరైన్ (0), అజింక్య రహానె (11) నిరాశపరిచారు. మూడు మ్యాచుల్లో నైట్‌రైడర్స్‌కు ఇది రెండో పరాజయం కాగా%ొ% ముంబయి ఇండియన్స్‌కు ఇదే తొలి విజయం.



## హెచ్‌సీయు వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తత

### భారీగా పోలీసులు మోహరింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతున్నది. వర్సిటీలో 400 ఎకరాల భూమిని ప్రభుత్వం విక్రయించవద్దని విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈనేపథ్యంలో కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పోలీసులు భారీగా మోహరించారు. మరోవైపు భూమిని చదును చేసేందుకు పెద్ద సంఖ్యలో జేసీబీలను వర్సిటీకి తరలించారు. ప్రొక్లైనర్‌తో చెట్లను తొలగిస్తున్నారు. గత రాత్రి నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతున్నది. కాగా, ఉగాది పండుగ పూట హెచ్‌సీయూ రణరంగంలా మారిన విషయం తెలిసిందే. వర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూముల్లో ఆదివారం వందలాదిగా మోహరించిన పోలీసులు విద్యార్థులపై లాఠీ దెబ్బలతో విరుచుకుపడి దాదాపు 200 మందిని అరెస్ట్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. టీజీఐఐసీ, రెవెన్యూ అధికారులు జేసీబీలతో పోలీసుల కాపలా నడుమ వర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూముల్లోకి వచ్చారు. దట్టమైన పొదలు, చెట్లను పెకిలించసాగారు. గమనించిన కొందరు విద్యార్థులు అక్కడికి చేరుకునేసరికి పోలీసులు చుట్టుముట్టారు. దొరికినోళ్లను దొరికినట్టే బంధించి వ్యాన్లలోకి ఎక్కించే ప్రయత్నం చేశారు. ప్రతిఘటించినవారిని లాఠీలతో ఇష్టం వచ్చినట్టు కొట్టారు. పర్యావరణాన్ని దెబ్బతీస్తూ.. జీవవైవిధ్యానికి నష్టం కలిగించే ప్రయత్నాలు చేయవద్దని నినదిస్తూ

మిగతా 4లో..

## జూన్‌లో సాగుకు గోదావరి జలాలు

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



వర్షాలతో సంబంధం లేకుండా ఖమ్మంజిల్లా రైతులు జూన్‌లో గోదావరి జలాలతో సాగు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కల్లూరుగూడెంలో మంత్రి తుమ్మల ఆయిల్‌పాం నూతన కర్మాగార పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో సంబంధం లేకుండా ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందేలా సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అందుకుగాను ఎత్తిపోతల పెండింగ్ పనులకు సంబంధించి అంచనాలను సీఎం ఆమోదించినట్టు తెలిపారు.

## ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ గడువు పొడిగింపు?

- ఆశించిన స్థాయిలో కనిపించని స్పందన
- గడువు పొడిగింపు దిశగా సర్కార్ యోచన
- 2,3 రోజుల్లో అధికారిక ఉత్తర్వులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




రాష్ట్రంలో అ నధికార లే అవుట్‌లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ కు ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ గడువు సోమవారంతో ముగిసింది. అ యితే ప్లాట్ల యాజమానుల నుంచి ఆశించిన స్థాయి స్పందన రాకపోవడంతో ఎల్‌ఆర్‌ఎస్ గడువును పొడిగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. దీనిపై రెండు మూడు రోజు ల్లో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశముంది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్‌ఆర్‌ఎస్)లో

మిగతా 4లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఘనంగా రంజాన్ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగను పద్మాజి వాడి చౌరస్తా సమీపంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సదాశివ నగర్, అడ్లూరు ఎల్లారెడ్డి కుప్రియాల్ ,ర్యారావుపేట్ ,కల్వరాల్ ,బొంపల్లి ,ఉత్తునూర్ తదితర గ్రామాలలో ముస్లిం మైనారిటీలు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాలకు వెళ్లి ఈద్-ఉల్-ఫితర్ నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో చేశారు ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రంజాన్ మాసం నెల పొడుపు చూసినప్పటినుండి నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టారు తిరిగి ఆదివారం నెలపొడుపు చూసి ఉపవాస దీక్షలు విరమించి సోమవారం ఉదయం రంజాన్ పండుగ జరు ఎ. మజీద్ లలో కాకుండా ఈద్గా వద్ద చేసే ఈ ప్రత్యేక నమాజ్ కు తరలి వెళ్లారు ప్రత్యేక నమాజ్ అనంతరం ప్రపంచ మానవాళి సుఖశాంతుల కోసం ప్రార్థించారు నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు కులమతాలకు అతీతంగా బంధుమిత్రులను ఆహ్వానించుకుని విందులో పాల్గొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు అధికారులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు .

## ఘనంగా రంజాన్ వేడుకలు

### నూతన దుస్తులు, తీపి వంటకాలతో వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఉమ్మడి కొత్తగూడ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం ముస్లింల పవిత్ర రంజాన్ వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థన సందర్భంగ కొత్తగూడ మజీద్ ఏ అర్ఫాత్ అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ సమక్షంలో అంగరంగ వైభవంగా ఈద్ గాలను హంగు అర్భటాలతో ఏర్పాటు చేశారు. గత నెల రోజుల పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఆదివారం నాటితో ముగియడంతో సోమవారం రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు వేకువ జామున తల స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి చిన్న పెద్ద అంతా కలిసి ప్రత్యేక ఈదుల్ ఫితర్ నమాజు కై కొత్తగూడ ఈద్ గా చేరుకున్నారు.. మౌలానా ముదస్సిర్ ఖురాన్ పఠించి ప్రత్యేక నమాజ్ ఈదుల్ ఫితర్ నమాజ్ పాటించారు. చిన్న, పెద్ద అంతా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని అలై బలై చేసుకున్నారు. అక్కడి నుండి నేరుగా ముస్లిం సోదరులంతా ఖబ్రస్తాన్ చేరుకొని సమాధుల వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం తమ తమ ఇళ్లను చేరుకొని తల్లి దండ్రుల ఆశీర్వాదం తీసుకొని కుటుంబ సభ్యులకు, బంధువులకు శుభాకాంక్షలు తెలియజేసి ఇరుగు పొరుగు వారికి తీపి పదార్థాలు పంపించి ఇళ్లల్లో వండిన రకరకాల వంటకాలు కుటుంబ సమేతంగా ఆరగించారు. ఈ వేడుకల్లో ముస్లీం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో యాకుబ్ పాషాలు, సర్వర్, పాషా, దస్తగిరి, అన్వర్, హైమద్,టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు సల్మాన్ ,ఖాజా,సయ్యద్,తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పండగ

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధతో ఘనంగా రంజాన్ పండుగను నిర్వహించుకున్నారు రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలు ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ప్రార్థన అనంతరం ఒకరికొకరు అలైబలై చెప్పుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని తిప్పారం తాండ లో గల శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా రూ.51000లను ఈ.కే బల్వంత్ రావు పటేల్ తండ్రి రామారావు పటేల్, తిప్పారం వారు అందించారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిషన్ నాయక్, మాజీఉప సర్పంచ్ గంగారం తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంగం నూతన కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలకేంద్రంలోనీ గాంధారి పట్టణ ముదిరాజ్ సంగం సభ్యులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులునిగా సంగని ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు :అరిగే అంజయ్య ,కోశాధికారిగా కావటి బాలయ్య, కార్యదర్శిగా తూర్పు రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు

# చెట్లను నరికేస్తున్న కలప తిమింగళాలు...?

- యథేచ్ఛగా అక్రమ కలప రవాణా
- నీరు గారి పోతున్న హరితహారం లక్ష్యం
- నిర్లక్ష్యంగా అధికారులు.. యదేచ్ఛగా అక్రమ రవాణా..?
- ఫారెస్ట్ అధికారులకు నెలవారీ మామూళ్లు అక్రమ పర్మిషన్ లే వారికి అండా..?

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమంలో నర్సరీల్లో కోట్ల మొక్కలు,పెంచి నాటుతు యజ్ఞంలా చేపడుతు పెరిగిన చెట్లను మాత్రం కాపాటంలో నిర్లక్ష్యం వల్ల అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తూ ప్రభుత్వ కృషిని ,శ్రమను భూడిదలో పోసిన పన్నీరు లామార్చుతున్నారు.మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం కొంతమంది అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది, వన సంపద సంరక్షణ కోసం తీసుకువచ్చిన వాల్టా చట్టం, క్షేత్ర స్థాయి అధికారులు-అక్రమార్కుల దోస్తీ తో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. వృక్షో రక్షతి రక్షితః అనే అర్థం మరిచిన సంభందిత అధికారులు.. జిల్లా వ్యాప్తంగా స్మగ్లర్లు అక్రమంగా కలపను రవాణా చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా ..చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపనలు వినిపిస్తున్నాయి. ఆధునిక



యంత్రాలను వినియోగించి మోటార్ రంపాలతో భారీ వృక్షాలను గుట్టుచప్పుడు కాకుండా నరికి వేస్తూ చిన్న గూడూరు మండలంలో కలప అక్రమ రవాణా వ్యాపారులు తమ అనుచరులతో అధికారులకు నెలవారీ మామూళ్ళ ను ముట్టజెప్పిస్తున్నట్లు మండలంలో జోరుగా చర్చలు జరుగు తున్నాయి నెలవారీ మామూళ్లు కి అలవాటు పడ్డ అధికారులు నిత్యం చిన్న గూడూరు మండల కేంద్రాలగుండా భారీ వాహనాలలో తరలిస్తున్నా చూసి చూడనట్టు వ్యవ హరించడంతో తమ దందాను మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగిపోతున్నాయని మండిపడుతున్నారు. వేప తుమ్మ , మర్రి ,నమిలి, నార,చింత , బొడ్డు మళ్ళీ,గా పిలిచే బారి చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదని, పంట పొలాలు, చేలు వెంబడి గుట్టల ప్రాంతాలోని చెట్లు , రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను రోజుకు వందలాది వృక్షాలు నేలకులుస్తున్నారు,పగలు వేళలో డంపులు ఏర్పాటు చేస్తూ, రాత్రి వేళల్లో డీసీఎం, లారీలు వంటి భారీ వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చెట్ల నరికి వేత పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యం గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతు న్నారు. మొక్కలను పెంచడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయిలు కేటాయిస్తూ హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు కలప రవాణా దారులు పెద్ద పెద్ద వృక్షాలను నేలకూల్చుతున్నారనీ చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని , అక్రమ కలప రవాణా కు సహకరిస్తున్న అదికారులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా రంజాన్ పండగ...







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నెల రోజులుగా ఆధ్యాత్మిక చింతనలో గడిపిన ముస్లింలు, దానధర్మాల పండుగలా భావించే ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్)ను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సామరస్య భావాలకు,సమున్నత జీవన విధానానికి ప్రతీకగా,పరస్పర ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా భావించే ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా మండల కేంద్రంతో పాటు నెహ్రూనగర్,జానకంపెట్,కుర్నపల్లి, మంగల్ పహాడ్, ఏఆర్పీక్యాంప్ గ్రామాల్లో ముస్తాబు చేసిన ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. గతనెల 2వ తేదీ నుంచి రంజాన్ మాసం ప్రారంభం కాగా సోమవారంతో ముగిసింది. నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లిం లు దీక్షలు విరమించి ఈద్- ఉల్- ఫితర్‌ను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు. ఈద్- ఉల్- ఫితర్‌ను దానధర్మాల పండుగగా భావించి నిరుపే దలకు విస్మరించకూడదనే ఉద్దేశ్యంతో ముస్లిం తనకు తోచిన మేరకు దానం చేశారు. పండుగ రోజున ముస్లింలు ఉదయమే స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్ద,మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసారు. మసీదు లో,ఈద్గాల్లో ప్రార్థనల అనంతరం మత పెద్దల సందేశాలను శ్రద్ధగా విని ఒకరినొకరు ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు (ఈద్‌ముబారక్) తెలుపుకున్నారు.



# పెద్ద మల్లారెడ్డిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
- మద్యం మత్తులో జోగుతున్న మద్యం ప్రియులు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్





బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగు తున్నాయి. ఉదయం 5 గంటల నుండి మద్యం ప్రియులు బెల్ట్ షాపులు, కల్లు దుకాణాలు, చాయ్ హోటలలో అడ్డగా మార్చుకొని మద్యం సేవిస్తున్నారు. పుట్టగొడుగుల్లా విస్తరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నాయి. క్వాటర్ బాటిల్ పై 20 నుంచి 30 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారు. గ్రామంలో మద్యం విక్రయాలు ఏరులై పారుతుండటంపై ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నా, ఎక్సైజ్ అధికారులు ఈ అంశంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండతో మండల వ్యాప్తంగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని. అర్ధరాత్రి వరకు ఈ దందా బహిరం గంగానే కొనసాగుతుండటంతో, మద్యం సేవించిన వారు మత్తులో పడిపోతూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ బెల్ట్ షాపులపై వచ్చిన ఫిర్యాదులకు అధికారులు స్పందించడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతుండగా, ఉన్నతాధికారులు ఈ అంశంపై దృష్టి సారించి ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## పోతంగల్ కలాన్‌లో ఘనంగా కుస్తీ పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలం లోని పోతంగల్ కలాన్ లో సోమవారం వారు ఘనంగా కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్ర నుండి వివిధ ప్రాంతాల నుండి మల్ల యోధులు పాల్గొన్నారు. చివరి కుస్తీ బహుమతి మహారాష్ట్ర వాసి గెలుచుకున్నారు ఆయన కు వెండి బహు మతి గా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ బాలరాజ్, విడిసి చైర్మన్ గ్రామ ప్రజలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
01-04-2025


# రాష్ట్రంలో భయంకరమైన రోజులు

- కాంగ్రెస్ దుష్పరిపాలనతో రాష్ట్రం వందేండ్లు వెనక్కు
- అబద్ధాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- పథకాలు ఎవరికి అందుతున్నాయో తెలియడం లేదని ఎద్దేవా



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో భయంకర మైన రోజులు వచ్చాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన వల్ల తెలంగాణ వందేండ్లు వెనక్కివెళ్లిన పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, అబద్ధాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువ కాలం పరిపాలించలేరని స్పష్టం చేశారు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గురువారం నిజామాబాద్ జిల్లా ధర్పల్లిలో ఓ కార్యక్రమానికి హాజరైన ఆమె.. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ అన్నారని గుర్తు చేశారు. 130 ఏండ్ల చరిత్ర ఉన్నదని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందని ప్రశ్నిం చారు. చేతిలో ఎర్రబుక్కు పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని, సచివాలయం లో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నార ని వివరించారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నా రని, కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చే ఆలోచనతో ఉందని అను మానం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారని, కేసీఆర్ హయాంలో నేరుగా లబ్ధిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శించారు.

## ఢిల్లీకి భారీగా తరలి వెళ్లిన గౌడులు

### జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త–సదాశివనగర్



దేశవ్యాప్తంగా ఉన్న గౌడులను ఒక తాటిపైకి తెచ్చి వారందరి నోట పాపన్న మహారాజ్ చరిత్రను ప్రచారం చేయించే బృహత్తరమైన బాధ్యత మనందరిదని తెలియజేయడం కోసమే ఈ పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దినోత్సవం కార్యక్రమామని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. ఢిల్లీలో ఏప్రిల్ రెండవ తేదీన కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జరిగే కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నుండి భారీగా గౌడ సోదరులు తరలి వెళు న్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రానాకలాన్‌లో జడకొప్పులాట..





టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని రానాకలాన్ గ్రామంలో సోమ వారం సరస్వతీ కోలల మండలి ఆద్వర్యంలో జడ కొప్పులాట కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామంలో ప్రతీ ఏటా ఉగాది పర్వదినోత్సవం సందర్భంగా గ్రామంలో జడ కొప్పులాటను నిర్వహించడం ఆనవాయితీ ఇందులో బాగంగా సోమవారం ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామ మాజీ ఎంపిటిసి ఆకుల సురేష్ కోలల మండలి సభ్యులకు డ్రెస్ కోడ్ తో కూడిన టీషర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజిరెడ్డి, భూపతి, కోలల మండలి సభ్యులు అబ్బయ్య, కుమ్మరి నడిపి సాయిలు, గుండ శ్రీనివాస్,లడ్డు దేవెందర్, గంగాదర్,తదితరులు పాల్గొన్నారు.

# ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే

- ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ భూమి లేదు
- 21 ఏండ్ల కిత్రం కేటాయించిన భూమిని కోర్టు ద్వారా దక్కించుకున్నాం
- అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదు
- హెచ్‌సీయూ భూములపై టీజీఐఐసీ వివరణ

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై యాజమాన్య హక్కు తమదేనని తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీఐఐసీ) వివరణ ఇచ్చింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో చట్టపరంగా గెలవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని పేర్కొంది. ”కంచె గచ్చిబౌలి గ్రామంలోని సర్వేనంబర్ 25లో 400 ఎకరాల భూమిని 2004లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్రీడా వసతుల అభివృద్ధికి ఐఎంజీ అకడమీస్ భారత ప్రయివేట్ లిమిటెడ్‌కు కేటాయించింది. వారు ప్రాజెక్టును ప్రారంభించకపోవడంతో 2006లో ఆ కేటాయింపును రద్దు చేసి ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ శాఖకు కేటాయించింది. దాంతో ఐఎంజీ సంస్థ 2006లో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత 2024లో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దాంతో ఐఎంజీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. అక్కడ కూడా ఆ సంస్థకు చుక్కెదురైంది. ఆ భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది. ఐటీ, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆ 400 ఎకరాలు కేటాయించాలని టీజీఐఐసీ 2024, జూన్ 19న ప్రతిపాదనలు సమర్పించింది. ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ఆ భూమి హక్కులను టీజీఐఐసీకి బదలాయిస్తూ 2024, జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు భూమికి సంబంధించి పంచనామా నిర్వహించి 2024, జులై 1న టీజీఐఐసీకి అప్పగించారు” అని వివరించింది. వాస్తవం ఈ విధంగా ఉంటే, కొన్ని మీడియాల్లో అటవీ భూమనీ, బఫెల్లో లేక్, పీకాక్ లేక్ ఉన్నాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొంది.




ఉమ్మడి సరిహద్దులకు సంబంధించి సహకరించాలని టీజీఐఐసీ సైబరాబాద్ జోనల్ మేనేజర్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌కు 2024, జులై 04వ తేదీన లేఖ రాశారని తెలిపింది. వారి సమ్మతితోనే 2024, జులై 19న రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ధారించారని పేర్కొంది.

## పోచారంలో జడ కొప్పులాట..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జడకొప్పులాట కోలాటం కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామంలో ప్రతీ ఏటా ఉగాది పర్వదినోత్సవం సంద ర్భంగా గ్రామంలో జాడ కొప్పులాటను నిర్వహించడం ఆనవాయితీ ఇందులో బాగంగా సోమ వారం ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా పలువురు మాట్లాడుతూ...గ్రామంలో పాడి పంటలు,సంవృద్ధిగా పండాలని గ్రామస్తులు పాటలు పడుతూ దేవుణ్ణి వేడుకోవడం ఆనాటి నుండి సంప్రదాయంగా ఆనాయితీగా వస్తున్నదాని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్యామల అంజనీకుమార్, కమిటీ సభ్యులు నరేధర్,క్యాషియర్ లక్ష్మయ్య,నాయకులు తాడేం ఇస్తారి, తాడేం ప్రదీప్, ఒడ్డెట్టి శ్రీనివాస్,కట్టలక్ష్మయ్యా, కట్టాసుధాకర్,రాంచందర్, ప్రవీణ్,కాశీర్,వెనుక గంగారాం, దండెం సాయిలు,ఆనంద్,సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు

### ముఖ్య అతిథిగా మార్కెట్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులను కలిసి నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో గడపడం చాలా సంతృప్తినిచ్చింది, హిందూ ముస్లింలు కలసి మెలసి సోదరా భావం సమానత్వం సమైక్యత స్ఫూర్తిని నింపే విధంగా ఉండాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు,మత గురువు మౌలానా,మైనారిటీ మండల అధ్యక్షులు జాన్ సార్, లాలు, జాన్, మజీద్, మౌలానా అబ్దుల్ అహద్, దస్తగిరి, జానీ బాషా, ఉస్మాన్, అటల్ పీరా, షబ్బీర్, అబ్దుల్, హమీద్, ముస్తఫా, కరీం, అక్రమ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, యూత్ కాంగ్రెస్ అశోక్ యాదవ్, నాయకులు మాచర్ల అనిల్, పెద్ద బోయిన అజయ్,ప్రవీణ్ రెడ్డి, అనోక్, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, వంశీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్ మండల గ్రామాలలో ఈద్ ఉల్ ఫిరత్ వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్





మాక్లూర్ మండలం అన్నిగ్రామాలలో ఈద్ ఉల్ ఫిరత్ (రంజాన్) పండుగను మైనార్టీ సోదరి సోదరులు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం స్నానమంచి కొత్తబట్టలు ధరించి పిల్లాపాపలతో కలిసి పురుషులంత ఈద్గాల వద్ద నమాజ్ చేసి కుంబసభ్యులతో కలిసి సుఖసంతో షాలతో యుండాలని అల్లాను వేడుకొన్నారు. మహిళామణు లంతా ఇంటి వద్దనే నమాజ్ ఆచరించారు. ఆదివారం నెలవంక కనిపించడం తో సోమవారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సంవత్సరం 29 రోజులు ఉపవాసలు ఆచరించారని మతపెద్దలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసం మహమ్మదీయులకు ముఖ్యమైన పండుగని పెద్దలు తెలియజేశారు బంధువులను, స్నేహితులను ఇండ్లలోకి పిలిసి ఆలోంగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కుటుంబసభ్యులు, స్నేహితులు భోజనం తిని,సేమియాలతో సంతోషంగా గడిపారు.

## ప్రజా ప్రభుత్వం ఇదేనా!

### డివైఎఫ్ఎల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్


టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



ప్రజా ప్రభుత్వం ఇదేనా డి వై ఎఫ్ ఎల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగోని అమరేందర్ మాట్లాడుతూ హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై అత్యంత క్రూరంగా వ్యవహరించిన పోలీసులు. పోలీసుల నిర్బంధంలో యూనివర్సిటీ విద్యార్థులు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న యూనివర్సిటీ భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కన్ను పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3నెలల్లోనే రాజేంద్రనగర్ లో ఉ న్న అగ్రికల్చర్ యూనివర్సిటీ భూమిని హైకోర్టు కోసం కేటాయించారు. ఇప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఉన్న హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమి వేలం వేస్తున్నారు. ప్రభుత్వ భూమి ఎక్కడ లేదా విశ్వ విద్యాలయాలకు కేటాయించిన చోటే ఉందా..? ప్రభుత్వ భూములను పెద్ద పెద్ద కార్పొరేట్ లకు అప్పనంగా అప్పచెప్తూ విజ్ఞాన వంతులను తీర్చిదిద్దాల్సిన విద్యాలయాల భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడింది. రంగారెడ్డి జిల్లాలో భూములు అత్యంత విలువైనవి. రేవంత్ రెడ్డి కి దమ్ము ఉంటే రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో ఉన్న రామోజీ సిటీ యాజమాన్యం 370 ఎకరాల భూమి కాజేయడానికి ప్రయత్నం చేస్తుంది. ఆ భూమిని కాపాడండి. అలాంటి దోచుకునే వారిని ఏమి చేయాలని ప్రభుత్వం, రేపటి విద్యార్థుల భవిష్యత్తుకు విశ్వవిద్యాలయాల భూమిని వేలం వేయకుండా ఆపా లని నిరసనలు విద్యార్థుల ఆనీ చూడకూడ ఈడ్చుకెళ్తు. అరెస్టులు చేయడమేనా ప్రజా ప్రభుత్వం అంటే. హైడ్రా పేరుతో ప్రభుత్వ భూములను కడుతున్నాం అని జబ్బలు చేర్చుకునే ప్రభుత్వం ఈ భూమి ఎందుకు వేలం వేస్తుందో. నరం లేని నాలుక బై మేము ఏమైనా మాట్లాడతాం అన్నట్టే ఉంది రేవంత్ ప్రభుత్వం తీరు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలి. భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి.

## తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ సన్మానించిన ఏపూరి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నియోజకవర్గ తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎల్సోజు చామంతి నరేష్ గార్లను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిప్పలపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఇలాంటి గౌరవం దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## డ్రైవర్, కండక్టర్ పై దాడి.. దాడి చేసిన వారిపై కేసు నమోదు..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని దూపల్లి గేట్ వద్ద ఆర్టిసి డ్రైవర్, కండక్టర్ పై ఇద్దరు వ్యక్తులు దాడిచేశారు. బోధన్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నిజామాబాద్ నుంచి బోధన్ వెళుతుండగా దూపల్లి గేటు వద్ద సల్మాన్, ముఖిద్ అనే ఇద్దరు యువకులు బస్సును ఆపి డ్రైవర్, కండక్టర్ పై దాడి చేశారని ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణరెడ్డి తెలిపారు. డ్రైవర్ శేఖర్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్ఐ తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
01-04-2025


# ఫిలిప్పీన్స్‌కు మన బియ్యం



- తొలి విడతగా 12,500 టన్నుల బియ్యం
- కాకినాడ పోర్టు నుంచి బయలుదేరిన నౌక
- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- మొత్తం 8 లక్షల టన్నులబియ్యం ఎగుమతికి ఒప్పందం
- మిగులు ధాన్యాన్నే ప్రపంచ మార్కెట్‌లో విక్రయిస్తున్నాం : ఉత్తమ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ బియ్యం అంతర్జాతీయ మార్కెట్లోకి అడుగిడుతున్నది. ఆగ్నేయాసియాకు తొలి రవాణాతో తెలంగాణ బియ్యం ఎగుమతులతో ప్రపంచ మార్కెట్‌లోకి ప్రవేశించింది. కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తొలి విడతలో 12,500 టన్నుల బియ్యంతో వెళ్తున్న షిప్‌ను పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఫిలిప్పీన్స్‌కు మొత్తం 8 లక్షల టన్నుల బియ్యం ఎగుమతులకు ఒప్పందం చే సుకుంది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణలో పంటలకు అనుకూలమైన నేల, వాతావరణ పరిస్థితులకు తోడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందించిన సహకారంతో వరి ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయన్నారు. మిగులు వరి ధాన్యాన్ని ప్రపంచ మార్కెట్లలో విక్రయించే దిశలో ఇది ఒక కీలకమైన మలుపుగా మంత్రి అభివర్ణించారు. తెలంగాణ, ఫిలిప్పీన్స్ అధికారుల మధ్య అనేక దఫాలుగా చర్చలు జరిగాయని, బియ్యం నాణ్యతను పరిశీలించిన తర్వాత ఫిలిప్పీన్స్ ప్రభుత్వం మొదటిసారిగా కొనుగోలు చేయాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్, ఫిలిప్పీన్స్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లాంటర్స్ ప్రొడక్ట్ ఇంక్ మధ్య ఒప్పందం కుదిరినట్లు వివరించారు. రాష్ట్రంలోని 103 బియ్యం మిల్లులు వడ్లను మిల్లింగ్ చేసి సకాలంలో బియ్యం ఎగుమతులకు సహకరించాయన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని, తెలంగాణ బియ్యం త్వరలో అంతర్జాతీయ మార్కెట్లలోకి విస్తరించి పట్టు సాధిస్తుందన్న విశ్వాసాన్ని మంత్రి ఉత్తమ్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరి పండించే రైతులను, రైస్ మిల్లర్లను, పౌర సరఫరాల కార్పొరేషన్ అధికారులను మంత్రి అభినందించారు. రాష్ట్రంలో రైతుల ఆదాయాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ఆర్థిక భారాన్ని తగ్గించే కార్యక్రమాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ మద్దతు ఇస్తూనే ఉంటుందని మంత్రి చెప్పారు.

## రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక

### టీపీసీసీ రాష్ట్ర నాయకులు మహ్మద్ రజాక్



టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సోదరులు స్థానిక ఈద్గాలో రంజాన్ వేడుకలను సామూహిక ప్రార్థనలు చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు టీపీసీసీ రాష్ట్ర నాయకులు మహ్మద్ రజాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసం అని మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అన్నారు. అల్లా మీకు శాంతి, శ్రేయస్సును ప్రసాదించాలనీ ఈ రంజాన్ పండుగా అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సోదరులందరికి ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, ఈద్గా కమిటీ చైర్మన్ మహ్మద్ ఖాలెక్, మజీద్ కమిటీ సదర్ మహ్మద్ మునీర్, నాయబ్ సదర్ మహ్మద్ ఎజాస్, మైనార్టీ నాయకులు చాంద్ సాబ్, మహ్మద్ ఉస్మాన్, మహ్మద్ జానీ, కరీం సాబ్, ఖాసీం సాబ్, భువనగిరి ఫేరోజ్ భాయ్, నజీర్, అహ్మద్, సలీం, రహీమ్, మదార్, గాలిబ్, జిలానీ, అఖిల్ అబ్బు, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ గడువు పొడిగింపు?

(మొదటి పేజీ తరువాయి)..



భాగంగా సర్కారు 25 శాతం రాయితీతో కూడిన వన్‌టైమ్ సెటిల్‌మెంట్(ఒటిఎస్) ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ వద్ద ఉన్న దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం మొత్తం 20,00,493 మందికి ఫీజు చెల్లించాలంటూ డిమాండు నోటీసును జారీ చేసింది. అంటే వీరంతా రాయితీ పోను మిగతా ఫీజును చెల్లించి తమ స్థలాలు క్రమబద్ధీకరణ చేసుకోవచ్చు. అయితే శనివారం సాయంత్రం వరకు దాదాపు 4 లక్షల మంది మాత్రమే ఫీజును చెల్లించారు. చివరి రోజైన సోమవారం మరో లక్ష మంది వరకు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించినట్లు సమాచారం. అయినప్పటికీ ఇంకా 15 లక్షల దరఖాస్తులు మిగిలిపోతాయి. వాస్తవానికి మార్చి మొదటి వారంలోనే ఒటిఎస్‌ను(వన్‌టైమ్ సెటిల్‌మెంట్) అందుబాటులోకి తెచ్చినప్పటికీ మొదట్లో అనేక సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లింపునకు పలు ఆటంకాలు ఎదురుకావడం, ఒక్కోసారి పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో పాటు ఫీజు చెల్లింపులో కూడా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. తరువాత అధికారులు క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరించారు. గత 7 రోజులుగా అంతా సాఫీగా సాగుతోంది. అందుకే ఇప్పటి వరకు పూర్తయిన ఫీజు చెల్లింపుల్లో సగం గత వారం రోజుల్లోనే జరిగాయి. ఆదివారం ఉగాది పర్వదినం కాగా సోమవారం రంజాన్ పర్వదినం. అయితే సెలవు రోజులైనప్పటికీ ఫీజు చెల్లించవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. కానీ, పండగ రోజుల్లో డబ్బులు సర్దుబాటు చేసుకోవడం కష్టమని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మరో నెల రోజులైనా ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ గడువు పొడిగించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

## మయన్మార్‌లో మళ్లీ భూకంపం..

(మొదటి పేజీ తరువాయి)..

తీవ్రతతో, 20 నిమిషాల వ్యవధిలో 4.7 తీవ్రతతో వరుసగా ప్రకంపనలు వచ్చినట్లు భూకంపన వైజ్ఞానిక కేంద్రాలు వెల్లడించాయి. తాజాగా మరోసారి భూకంపం రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఆకాశహర్మ్యం కుప్పకూలిన ఘటనలో అక్కడ పనిచేస్తోన్న వారిలో 78 మంది కార్మికులు గల్లంతయ్యారు. వారి జాడ ఇంకా తెలియరాలేదు. భారీగా ఉన్న శిథిలాలను తొలగించడానికి శక్తిమంతమైన యంత్రాలను వినియోగిస్తున్నారు.

## హెచ్‌సీయు వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)..

అక్కడికి చేరకున్న విద్యార్థులపై పోలీసులు రెచ్చిపోయారు. కాళ్లు, చేతులు పట్టుకొని నేలపై ఈడ్చుకెళ్లి వ్యాన్లలోకి ఎక్కించారు. అరెస్టులను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిని వర్సిటీలో పరిగెత్తిస్తూ మరీ లాఠీలతో చితకబాదారు. 200 మందికి పైగా విద్యార్థులను రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి, కొల్లూరు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఠాణాలకు తరలించే క్రమంలో ఎక్కడికి తీసుకెళ్తున్నారో చెప్పాలని అడిగినందుకు హెల్మెట్లు, ప్రొటెక్షన్ షీల్డ్‌తో విచక్షణా రహితంగా కొట్టారు. కొందరు పోలీసులు తమను బూతులు తిట్టారని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు. పోలీసుల అరాచకాన్ని ప్రశ్నించిన ఆడపిల్లలను మహిళా పోలీసులు జుట్టుపట్టుకుని నేలపై ఈడ్చుకుంటూ వ్యాను ఎక్కించారు. ఈక్రమంలో పదుల సంఖ్యలో విద్యార్థినులు గాయాలపాలయ్యారు. బట్టలు చిరిగిపోయినా పట్టించుకోకుండా విద్యార్థులను గుంజుకెళ్లారు. ఇతర రాష్ట్రాల వాళ్లు కావడంతో తెలుగు రాదని.. బూతులు తిడుతూ లాక్కెళ్లారు. గాయాలతో రక్తం కారుతున్నా పట్టించుకోకుండా వ్యాన్ ఎక్కించి ఠాణాలకు తరలించారు. అడ్డుకోబోయిన యువకులను కాళ్లు, చేతులు పట్టుకుని వ్యాన్‌లో పడేశారు. పక్క కు నిలబడ్డ కొందరు విద్యార్థులను అకారణంగా లాక్కెళ్లి వ్యాన్ ఎక్కించారు. పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ తోటి విద్యార్థులు వర్సిటీ మెయిన్ గేట్ ఎదుట బైఠాయించారు. బయటకు రాకుండా నిర్బంధించడంతో అక్కడే కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

## జిసిసి హబ్..

(మొదటి పేజీ తరువాయి)..



### ప్రపంచంలో పేరొందిన సంస్థ

వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు వాన్‌గార్డ్ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ సంస్థ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనున్నది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్లాన్ చేస్తోంది.

### సంతోషకరం : సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ లో వాన్ గార్డ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటుకు ముందుకు రావడం ఆనందదాయకమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. వాన్ గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తగిన సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

### అనుకూల పరిస్థితులున్నాయి: సీఈవో సలీంరాంజీ

హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం ఉందని వాన్ గార్డ్ కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ తమకు అనువైన స్థలంగా ఎంపిక చేసుకుంటున్నలు చెప్పారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందని వెల్లడించారు.

## మద్యం మత్తులో భార్య గొంతు కోసిన భర్త

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నల్లగొండ జిల్లా, గుర్రంపోడ్ మండలం, తెరాటి గూడెంలో ఒక వ్యక్తి మద్యం మత్తులో తన భార్య గొంతు కోశాడు. ఈ సంఘటన సోమవారం తీవ్ర సంచలనం రేపింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దుగ్గెల కిరణ్, ఇదే మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన మేకల అరుణను ఏడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. బతుకుదెరువు కోసం తెరాటిగూడెం చేరుకుని అక్కడే నివాసం ఉంటున్నారు. మద్యానికి బానిసైన భర్తను అరుణ మందలించడంతో వారిద్దరి మధ్య వాదన తీవ్ర రూపం దాల్చింది. దీంతో కోపోద్రిక్తుడై మద్యం మత్తులో భార్య గొంతుకోసి చంపేశాడు. వీరికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# 2న ఢిల్లీలో బిసి సంఘాల ధర్నా

- 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఆందోళన
- పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు, ఎంఎల్ఏలు
- నేడు ఢిల్లీకి వెళ్లనున్న రాష్ట్ర మంత్రులు
- సంఘీభావం తెలపనున్న రాహుల్ గాంధీ సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి పాల్గొనే అవకాశం



హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ ఆమోదించిన వెనుకబడిన తరగతులకు 42 శా తం రిజర్వేషన్ల పెంపుదల కేంద్రంపై ఒత్తిడి పెం చేందుకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు మంగళవారం ఢిల్లీకి వెళ్తున్నారు. ఏప్రిల్ రెండో తేదీ బు ధవారం నాడు ఢిల్లీలో జరుగనున్న బిసి సంఘా ల మహాధర్నాకు మంత్రులు సంఘీభావం ప్రకటించనున్నారు. బిసి సంఘాల మహాధర్నాకు ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమా ర్క, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రు లు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఇతర మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్య తదితరులు పాల్గొ నే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రా హుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నారు.

## చత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

- దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక మృతి
- మావోయిస్టు కీలక నేత శాఖమూరి అప్పారావు సతీమణి
- ఈమె తలపై రూ.25లక్షల రివార్డు
- స్వస్థలం జనగామ జిల్లా కడవెండి గ్రామం

చర్ల: చత్తీస్‌గఢ్ అడవు ల్లో సోమవారం మరోసారి ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో జనగామ జిల్లా, కడవెండి గ్రామానికి చెందిన చెందిన మహిళా మావోయిస్టు నాయకురాలు రేణు క అలియాస్ చైతు అలియాస్ సరస్వతి మృ తి చెందారు. ఈమె ప్రముఖ మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు భార్య కావడం విశేషం. మృతురాలి తలపై రూ. 25 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. దంతెవాడబీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందడం తో సిఆర్‌పిఎఫ్, డిఆర్‌జి సిబ్బంది యాంటీ- నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులకు తెగబడగా భద్ర తా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటనా స్థలంలో ఓ మహిళా నక్సలైట్ మృతదేహాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆమె దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ టీమ్ ఇన్చార్జ్‌గా ఉన్నట్లు పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీఎత్తున తుపాకులు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. తాజా ఎన్‌కౌంటర్ కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు చత్తీస్‌గఢ్‌లో 141 మంది మావోయిస్టులను వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా సిబ్బంది హతమార్చారు. ఇంతవరకు 346 మంది మావోయిస్టులు లొంగిపోయారు.